


# సంకుచిత మనస్తత్వం

లక్కోజు శ్రీనివాసరావ్

పరీక్షలు అవడ అయేకొలదీ వర్కుమరీ ఖాళీగా వుంది. పాపం! శ్రీవారు నాగురించి ఆశతో ఎదురు చూస్తుంటారు.

పెళ్ళయిన వెంటనే అత్తవారింటికి వెళ్ళవలసి వది. కానీ, తప్పనిసరియైన పనులు వున్నందున కాలేజీకి వెళ్ళవలసి వచ్చింది. పెళ్ళయి పదిహేను రోజులైనా వెళ్ళడానికి తీరిక లేకపోయింది.

నాకు పధ్నాలుగేండ్ల వయస్సులోనే అమ్మా నాన్నా కారుప్రమాదంలో చనిపోయారు. బతికున్న వాళ్ళ ప్రేమను సరిగా పొందలేకపోయాను. వాళ్ళ ప్రేమ ఎంతపొందినా నాలు సంవత్సరాల వయస్సులోనే పొందగలిగాను. ఆ తర్వాత వైజాగ్ కాన్వెంట్‌లో చేర్చారు. అంటే మాది పక్కనేవున్న అనకాపల్లి. అందువల్ల వైజాగ్‌లో చేర్చారు. ఆ తర్వాత అమ్మా నాన్నా అప్పుడప్పుడూ వచ్చి చూసి వెళుతుండేవారు. ఇక అక్కడ నాకు ఇంగ్లీషు మీడియం చదువుతో సరిపోయేది. అమ్మా నాన్నా పోయిన తరువాత మా నాన్నగారి ప్రాణ స్నేహితుడైన మాధవరావుగారు మా ఆస్తిని నా పేర బ్యాంకులో వేశారు. తమతోపాటు వారు నన్ను వారివద్ద ఉండమన్నారు. కానీ నా చదువుకు అంతరాయం కలుగుతుందని, తరువాత ఒంటరిగా ఉండటం నాకు అలవాటని చెప్పి ఎలానో వారిని ఒప్పించాను.

* * *

పెండ్లి ఈడు దాటి పోతుందని ఆయనే ఈ సంబంధాన్ని తీసుకు వచ్చారు. నాలుగు వందలు తెచ్చుకుంటున్నాడు. బుద్ధిమంతుడు. వాళ్ళింటికి అతడు ఒక్కడే. నీకు అన్నివిధాల తగిన వాడని ఆయన ఈ పెళ్ళి చేశారు. ఆయనకు నేనెంతైనా ఋణపడి వున్నాను. అన్ని విధాల సుఖ పెట్టగల భర్త లభించాడంటే అది నా అదృష్టమనే చెప్పాలి. లేకుంటే అటువంటి ఉత్తముడు దొరకడం అరుదు. శ్రీవారిని తలుచుకోని రోజూ కనని కల అంటూ లేదు. నేను యిక్కడే వున్నాను కాని నా హృదయం ఎప్పుడో వారి దగ్గఱకు వెళ్ళి శ్రీవారి చుట్టూ పరిభ్రమిస్తుంది. మనస్సులో ఎంత ఆతృత వున్నా పని రొక్కటంవలన కదలలేక పోయాను..

పరీక్షలై పోయాయి. కాలేజీ కూడా మూసి వేశారు.

ఆ రోజే శ్రీవారి దగ్గఱకు ప్రయాణమని చాలా హడావిడిగా వున్నాను. చేసిందే పదిసార్లు చేస్తూ అంతా పరధ్యానంగా వున్నాను.

"ఏమే! జానకి! అంత హడావిడిగా సర్దుతున్నావు శ్రీవారి దగ్గరకనా?" అంటూ నారూమ్ మెట్ వనజ చిలిపిగా చూస్తూ కొంటెగా ప్రశ్నించింది. నేనెంత సేపటికి మాట్లాడక పోయేసరికి తిరిగి తనే "ఏమే మాట్లాడవు. నిన్నేమీ యిక్కడ కట్టి పారవేయనులే". అని లేని అభినయాన్ని తెచ్చుకుంటూ అంది. "పోవే కొంటెపిల్లా!" సామాను సర్దడం ముగించి 'దానివైపు' తిరిగి నవ్వుతూ అన్నాను. అది కిలకిలమని నవ్వుతూ శ్రీవారి పందర్లోనది రిసీవింగ్ డేట్ మర్చిపోయావు సుమా! ఈలోగా ఒకసారి గుర్తు చేస్తాననుకో. అయినా ఎందుకయినా మంచిదని హెచ్చరిస్తున్నాను." అంటూ నన్నెంతో ఏడిపించానన్నట్లుగా విజయోత్సాహంతో పొట్ట చెక్కలయ్యేట్లు

వస్తూంది ......

రాజమండ్రి అనే అక్షరాలు తాటికాయంతేసి కనిపించేసరికి, నా కళ్లు ఆనందంతో మెరిశాయి. నిరీక్షిస్తున్నది యెప్పటికో యెదురుపడ్డట్టు అయి విసురుగా గోడకు వచ్చే బంతిని ఆత్రంగా అందుకున్న గోడలా ప్లాట్‌ఫారం మీదకు విసురుగా దిగాను

రిక్షావాడిని పెట్టె లోపల పెట్టమని వాడి డబ్బులు యిచ్చి, నేను లోపలికి అడుగు పెట్టాను. "వచ్చావా జానకీ! వచ్చేముందు ఒక ఉత్తరం ముక్క వ్రాయకపోయావు?" అంటూ అత్తగారు పలుకరించారు. వ్యవధిలేక వ్రాయలేదండీ"-అన్నాను. "అలాగా వ్రాస్తేమేముటు చంటివాడును పంపు దొరకపట్టా. అసలే క్షణం తీరిక లేకుండా ఉంటున్నాడు-" అన్న అత్తగారి వింత ధోరణికి. కళా విహీనమైన ఆమె ముఖాన్ని చూసేసరికి నా ఉత్సాహమంతా పటాపంచలయి నీళ్ళుగారిపోయాను. నోటమాటరాక దిగులుగా క్రిందికిచూస్తూ అలా నిల్చుండిపోయాను.

"అలా నిలబడిపోయావేమో? కాసిన్ని నీళ్లు పోసుకుని రా. భోజనం వడ్డిస్తాను. ఎప్పుడు తిన్నావో-ఏమో?" అంటూ అత్తగారు వంటింటి వైపు నడిచారు.

స్నానం ముగించుకొని, భోజనంచేసి బడలికగా వుందని గదిలోని మంచంమీద పడుకొని శ్రీ వారి రాకకై ఆతృతగా ఎదురుచూస్తూ వున్నాను.

ఇరుగుపొరుగువాళ్ళకు నేనువచ్చినట్లు తెలిసింది. నన్ను చూడ్డానికని చిన్నవాళ్ళు,పెద్దవాళ్లు, వృద్ధులు బిలబిలమంటూ వచ్చేశారు. అత్తగారి పిలుపు విని వాళ్ళ హడావిడీ అదీచూసి నా గురించే అనుకొని దావిడిలోకి వచ్చాను. మొదట వాళ్ళను చూసి కలవరపడ్డా. తరువాత నిలద్రొక్కుకున్నాను. వచ్చిన వాళ్ళను చూసిన అత్తగారి ఆతృత, హడావిడియిక చెప్పలేం.

వాళ్ళంతా నాచుట్టూ మూగారు. మ్యూజియంలో క్రొత్త వింత జంతువుచుట్టూ మూగిన జనంలా. వారిలోని వృద్ధురాలొకామె "అమ్మాయీ! నీకు వంటా వార్పు వచ్చునా?" అంటూ చిత్రంగా బుగ్గలు నొక్కుకుంటూ వ్యంగ్యధోరణిలో ప్రశ్నించింది. దానికి కొందరు పెదవులు కొరుకుతూ, మరి కొందరు ముసిముసినవ్వులు నవ్వుతూ వింతగా నావైపు చూస్తున్నారు. వారి అసభ్య ప్రవర్తనకు నాకు తగని చిరాకు కల్గింది. వాళ్ళ ప్రవర్తనను చూసిన అత్తగారు అదేమిటర్రా అనేనా అనక, వాళ్ళతో శృతికలిపి నవ్వుతూ కూర్చున్నారు. నలుగురితో మాట్లాడడానికే బెరుకు కలిగేటప్పుడు, పది మంది క్రొత్తవాళ్ళలో వింతమృగాన్ని చూస్తున్నట్లున్న వాళ్ళలోను, ఎదుటివాళ్ళను హీనపరిచేటట్లు వెకిలిగా నవ్వుతూవున్న వాళ్ళమధ్య ఎలా నిలబడగలను? వళ్ళు సిగ్గుతో సగం చచ్చినట్లయింది. అయినప్పటికీ అత్తగారు బాధపడతారని నిర్లక్ష్యంగా గాక "మీ అంత వండలేకపోయినా ఏదో సామాన్యంగా చేయగలను" అని ఆ వృద్ధురాలికి సమాధానం చెప్పాను. అదేవిధంగా వాళ్లు వేసే ప్రశ్నల శర పరంపరలకు అయిష్టతతోనే జవాబులు యిచ్చాను. అక్కడితో ఆగిపోతుంది కదా అని. కాని ఒక మధ్య వయస్కురాలు "చదువుకున్న వాళ్ళకు గర్వం ఎక్కువ. మరి ఈమె ఎలాంటిదో?" అని ఎదురు చూస్తున్నది ఎప్పటికో ఎదుట పడినట్లు ఆత్రాన్నంతా అభిప్రాయంతో వెలిబుచ్చేసింది. ఆ వెంటనే-ఇంకొక నాలుగు రోజులు పోతే గాని అదే తెలుస్తుంది అని ఒక రెండు జడల యువతి పనిలేనట్లు ఒక జడను పట్టుకొని మళ్ళా అల్లుకుంటూ, ఆమె తనేదో గొప్పగా మాట్లాడినట్టు, చిలిపికళ్ళు చిన్నవిచేసుకొని, అల్లిన జడను విసురుగావెనక్కివిసిరి తనలోతనే నవ్వుకొంది. ఆమెమాటలో గొప్పతనాన్నికనుగొన్నట్లు మిగిలిన వారందరూ ఆమెను అనుసరించి నవ్వుతున్నారు. నాలాంటివాళ్లు వాళ్ళకున్నారో లేదో. కాని నాకు ఏడుపు వచ్చినంత పనయింది. వాళ్ళమీద ఎంతయినా కోపం వచ్చింది. ఇక అక్కడ ఉంటే



సుబ్బయ్య : "పూర్వకాలం చదువుకూ, ఈ కాలం చదువుకూ తేడా లేదంటావా?"

రామయ్య : ఎహ్హా – ఎందుకులేదూ – పూర్వకాలం అడుక్కుతిని చదివేవాళ్ళు. ఇప్పుడు చదువుకుని అడుక్కుతింటున్నారు!

—కె. యస్. శంకరరావు, మద్రాసు-19.

వాళ్ళనే మాటలు వింటూండవలెనని, అక్కడ నిలబడలేక ప్రయాణంవల్ల తలనొప్పిగా వుందని సాకుచెప్పి వాళ్ళ మధ్యనుంచి తప్పించుకొని గదిలోకి వెళ్ళిపోయాను.

సాయంత్రం అయిదుంపావు అయ్యాక శ్రీవారు వచ్చారు. రావడంతోనే అత్తగారు నాగురించి చెప్పినట్టున్నారు. సరాసరి నా దగ్గరకు వచ్చి "ఎప్పుడొచ్చావు జానకీ?" అని పలకరించారు. ఆయన్ని చూడ్డంతోనే నా హృదయం ఆనందంతో పొంగిపోయింది. మూడుగంటలకు వచ్చానని శ్రీవారిని తనివితీరా చూస్తూ జవాబు చెప్పాను. ఇక మాట్లాడానికి ఏమియూ లేనట్లుగా చివాలున వరండాలోకి వెళ్ళిపోయారు. నాకు చాలా ఆశ్చర్యమేసింది. నన్ను చూడ్డంతోటే ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయి అమాంతం నన్ను చేతుల్లోకి తీసుకుని వారి హృదయానికి హత్తుకుంటారని మురిసిపోతూ ఆనంద సౌధాలలో విహరిస్తున్న నా మనస్సు ఈ సంఘటనతో చివుక్కుమంది.

పొయిలోకి వెళ్ళినవారు అత్తగార్ని స్నానానికి నీళ్ళు తోడమన్నారు. ఆ మాట విని గభాలున బయటకువెళ్ళి-"అత్తగారూ నేను నీళ్ళు తోడతాను అన్నాను" "చిన్నప్పటినుండీ వాడికి ఏదయినా నేనే చేసిపెట్టాలి వెర్రివాగ్ను- ఇంతవయస్సు వచ్చినా యింకా నీళ్లు నేనే పొయ్యాలి. నాచేత చేయించుకుంటేగాని వాడికి తృప్తివుండదు చేస్తేనేగాని నా మనస్సు ఊరుకోదు. ఏం చేస్తామే అమ్మాయ్! ఈ ప్రాణి యిలా ఉన్నంతసేపూ తప్పదు. వెళ్ళిపోతే యేమోగాని. అయినా నీకెందుకులే శ్రమ అంటూ అత్తగారు పొయ్యిమీద నీళ్ళు తోడుతుంది. ఆమెకెదురుచెప్పలేక శ్రీవారిపంకచూసి మీరయినా చెప్పండి కాస్త అన్నాను.

"అమ్మ చెప్పినట్టువిందూ' అన్నారు వారు. ఆ మాటతో నా మనస్సు చివుక్కుమంది. చేసేది లేక ఒకసారి భగవంతుని తలంచుకుని లోపలికి వెళ్ళిపోయాను.

భోజనాలైనతరువాత నేను గదిలోకివెళ్ళి శ్రీవారి గురించి నిరీక్షిస్తున్నాను. ఇంతలోకి రానేవచ్చారు. నేను వెళ్ళి తలుపుగడియ పెటివచ్చి శ్రీవారి ప్రక్కనే కూర్చున్నాను. ఏవో కాసేపు పిచ్చాపాటి మాట్లాడిన తరువాత ఇలా అన్నారు: గుణవంతురాలవని, వినయవంతురాలవని మీ అత్తగారికి నీవంటే యిష్టం అని శ్రీవారన్నారు కాని యింట్లో అడుగుపెట్టినది మొదలు ప్రతి సంఘటన హృదయానికి బాధ కలిగించేదే.

శ్రీవారు వచ్చి గంట అవుతుంది. ఇంతలో బయటనుండి అత్తగారి పిలుపు వినవచ్చింది. నాయనా! చంటివాడూ...నిన్నేనురా చంటీ...ఒరే చంటీ. ఇంకా పలుకక పోయేసరికి ఒసేవ్ జానకీ! నీకయినా వినిపించడం లేదటే. చెవుల్లో చెట్లు మొలిచేయటర్రా? ఏమిరా? ఇంతంత కేకలేస్తుంటే ఇంకా బయటకు రావేరా-పెళ్లాన్ని పట్టుకుని ఉండి రాలేకపోతున్నావా. అది గాని రానీయడం లేదా?" అన్న కర్ణకఠోరమైన మాటలతోకూడిన అత్తగారి అరుపులు వినవచ్చేయి. ఆ అరుపులకు మృగరాజు గర్జనకు బెదిరిన లేడిలా వణుకుతూ, లేస్తున్న శ్రీవారి చేతులు పట్టుకున్నా. విదిలించుకు లేచిపోయారు. పరుగున వెళ్ళి, తలుపులకు అడ్డంగా నిల్చున్నాను. దగ్గరకు వచ్చి దారి యిమ్మన్నారు. అప్పుడు నేను "ఏమండీ! ఇప్పుడు మీరు బయటకువెళ్లడానికి వీల్లేదండీ. ఈసమయంలో పిలవడానికి ఆమెకు మనసెలా వచ్చిందండీ-ఇంకా నవ్వుకుంటుందండీ.ఆతర్వాతవెళ్దురుగానిపోనీ-ఏమండీ నా మాటలు వినండి" అని అనేక విధాల కాళ్లావేళ్లా పడి బ్రతిమిలాడుకున్నాను. లాభం లేకపోయింది. "నన్ను వెళ్ళనిస్తావా లేదా?" అని, "పమిట జారినా కనబడడంలేదా?" అని పెద్దగా చివాట్లు పెట్టి, ఎంత ఉండమన్నా వినిపించుకోకుండా వెళ్ళిపోయారు. మళ్ళా వస్తారని చాలా సేపు ఎదురు చూశాను. కాని ఎంత సేపటికీ రాకపోయేసరికి శ్రీవారు యిలా చేయడం ఎంత మాత్రం సహించలేక పోయాను. నా మనసుకు చాలా బాధ

కలిగింది. లేకపోతే భార్యాభర్తలు రాత్రిపూటయినా ఒకచోట కూర్చుని మాట్లాడకూడదా? అసలు మన బంగారం మంచిదయితే ఎవర్నో అనడం దేని కన్నట్లు శ్రీవారే ఆమెను వదలి ఉండలేక వెనకాలే తిరుగుతూవుంటే ఆమె పిలవక ఏం చేస్తుంది. ఆయన ఎంత నా దాకపోయేసరికి ఏడుస్తూ పడు కున్నాను......

తెల్లవారింది పనిమనిషివున్నా కొన్ని పనులలో సాయంచేసి కాఫీ పెట్టాను. శ్రీవారు కాఫీత్రాగి ఆఫీసుకు వెళ్ళిపోయారు. వంటలో కూడా సాయం చేశాను. మధ్యాహ్నం టిఫిన్ చేయడం, ఇంటికి ఎవరేనావస్తే అత్తగారు పిలిచినా పిలవకపోయినా, వెళ్ళి వినయంగా నిలబడి, వారడిగిన ప్రశ్నలకు సక్రమముగా జవాబులు చెప్పాను. ఉద్యోగం చేసే వాళ్ళకి గర్వం. పెద్దలను లెక్కచేయరు. అనే కొందరి అభిప్రాయానికి తావివ్వకుండా యింటిలోని పద్ధతులను గ్రహించి అతి మెలుకువతో మసలుకోసాగాను. అయినా ఏదో ఒకటి జరుగుతూనే వుండేది.

ఇలా రోజులు గడుస్తున్నాయి. కాని నాలోని ఓర్పు నశిస్తూ వచ్చింది. అసలు వివాహం ఎందుకు చేసుకున్నాను భగవంతుడా! అనే ప్రశ్న నన్ను మాటి మాటికీ వేధిస్తుండేది.

నేనూ ఒక మనిషినని, నాకూ అభిప్రాయాలు, అభిరుచులు వుంటాయని ఎందుకు తెలుసుకోలేక పోయారని. ఆయన మనస్తత్వం తెలిసికోలేక నాలో నేనే కృంగిపోయేదాన్ని. ఇంటికి వచ్చాక అత్తగార్ని వదలి ఎప్పుడైనా వంటరిగా కనిపిస్తా రేమోనని చూసేదాన్ని. అమ్మగారి చెంగు పట్టుకొని కూడా తిరుగుతూ వుండే ఆయన నాకెక్కడ కనిపిస్తారు. వచ్చి వారం రోజులైనా సరాగా ఒక్క రోజున కూడా నాతో లేరు. ఆ మాటకొస్తే ఆ వచ్చిన రోజు రాత్రి ఆ గంటసేపు బాగా మాట్లాడారను కోవాలి. నవదంపతులు ఎంత సర్దాగా వుంటారు. ఎంత సంతోషంగా ఉంటారు. ఎన్నెన్నో చూస్తారు. ఎక్కడెక్కడికో వెళతారు. నాకా భాగ్యం లేకపోయినా కనీసం ఊళ్ళోకయినా తీసుకొని పోకూడదా! రాజమండ్రి అంటే చారిత్రాత్మకంగా పేరొందిన నగరంకదా. ఎన్నో వింతలూ విశేషాలు వుంటాయి. సారంగధరుని మెట్ట, ధవళేశ్వరం ఆనకట్ట మొదలగున వెన్నెన్నో చూడాలని పెళ్ళయిన దగ్గరనుండి చాలా సర్దాపడ్డాను. శ్రీవారు కూడా అవన్నీ విపులంగా చెబుతారు. ఆకాశం లోని పక్షుల జంటలాగా సెలవు దొరికినప్పుడల్లా సంతోషంగా షైరు వెళ్ళవస్తాం - అని ఆశలతో నిండిన హృదయంతో వచ్చిన నాకు కలలోకూడా

# పేరంటానికి



- చిత్రం: వై. బాలయ్య.

ఊహించని విధముగా జరుగుతుందంటే నా హృదయం ఎంత కంపవుకోత అనుభవిస్తుందో ఆ భగవంతునికే తెలియాలి.

చిన్నప్పటినుండియూ యెవరి ప్రేమాదరణలకు నోచుకోకపోయినా ఉత్తముడైన భర్త ఆదరణలో అన్నింటినీ పొందగలనని ఎన్నో కలలు కన్నాను. పొరపాటుపడ్డాను. కానీ చివరకు కలలు కరిగి కన్నీరు మిగిలే రోజులే వచ్చాయి.

పదిక్ పాలితే సరిగ్గాఆరోజుకు నేనువచ్చివారం రోజులయింది శ్రీవారు కాఫీత్రాగి వీధిలోకివెళ్ళారు. తొమ్మిదిన్నర అవుతుంది- వంటగదిలో వంటచేస్తు న్నాను. అంతలో ఎవరోఇద్దరు తల్లీకూతుళ్ళు నట వచ్చారు. వారిలో తల్లి సుభద్రమ్మక్క-అంటూపిలవ సాగింది, అప్పుడే లోపలినుండి వస్తున్న అత్తగారు ఎదురు వెళ్ళి "ఏమే తాయారూ! ఊరునుండి ఎప్పుడు వచ్చారే తల్లీకూతుళ్ళు?" అంటూ పలక రించారు, దానికి-వారు రాత్రే వచ్చాంలే అన్నారు. "ఏమే కాంతా! నీ మొగుడు నిన్ను తీసుకు వెళ్ళదేమిటే!" అని అత్తగారన్నారు. "ఏమి తీసుకువెళతాడే మాయదారి మొగుడు. ఈ మధ్య ఉద్యోగాలు తీసేస్తున్నారంట- దీని మొగుణ్ణికూడా తీసేశారుట"-అని జవాబుగా ఆమె ఒక నిట్టూర్పు విడచి మళ్ళా వెంటనే అందుకుంది. "తీసేయక ఏంచేస్తారే! బంగారం లాంటి పిల్లని అనుమానించిపుట్టింట వదిలేస్తాడా! అందుకే దాని ఉసురుకాస్తా తగిలి ఆ ఉద్యోగం కాస్తా ఊడింది. భగవంతుడు తగిన ప్రాయశ్చిత్తం బాగా చేశాడు. ఇకనైనా వాడితప్పు తెలుసుకొని ఏలుకున్నాడా సరి లేదా కూటికి, గుడ్డకు కూడా అఘోరించి సీతా రామా దానమూహ్! అంటూ వీధుల వెంట తిరుగు తాడు. చూపుడ్రువేలు,బొటనవ్రేలుతో బుగ్గలు నొక్కు కుంటూ-ఎంతటి వాడు కాకపోతే ప్రక్కింటి వాళ్ళ అబ్బాయితోమాట్లాడుతుంటే, అంతమాత్రానవాళ్ళిద్దరికి ఏదో ఉందని వదలి వేస్తాడా!"-అంటూ కళ్ళనీరు పెట్టుకుంది. "ఊరుకోవే తాయారూ! వాడికి తగిన ప్రాయశ్చిత్తం జరిగిందిగా. ఇక వచ్చి దాని కాళ్ళ మీద వాల్తాడు లేవే. అన్నట్లు కోడలు దానకి వచ్చిందే" అంటూ అత్తగారు ఓదార్పు పలుకులు పలికారు. "అయ్యో! నా మతి మండా. వచ్చిన పనే మర్చిపోయాను" అంటూ కళ్ళుతుడుచుకొని - "ఇంట్లో అడుగుపెట్టే సరికి నీ కోడలు వచ్చిందని తెలిసింది. వెంటనే రావాలనుకున్నా. కానీ 'అంత అర్ధరాత్రి ఎందుకు లెద్దూ. ప్రొద్దునే వంటముగించుకొని వెళ్తే కానేపు కూర్చోవచ్చును' అని ఇప్పుడు వచ్చాను" అంటూ "ఏదే నీ కోడలు కనిపించదేం?" అంది "లోపల వంటచేస్తున్నది. పిలుస్తా నుండు" అని - "ఏమే దానకీ! చాప పట్టుకురా" అని అత్తగారు నన్ను పిల్చారు. వాళ్ళ సంభాషణను విస్తుపోయి వింటున్న నేను అత్తగారి పిలుపుకో ఈ లోకానికి వచ్చాను. చాప తెచ్చి, అత్తగారు చెప్పిన చోట వేశాను. వాళ్ళిద్దరూ కూర్చున్నారు. చాపకు ఒక ప్రక్కగావినయంగా నేనూ కూర్చున్నాను అత్త గారు నన్ను మాట్లాడుతుండమని చెప్పి వంటగది వైపు దారి తీశారు.

తీరిక వేళల అమ్మ నాగురించి ఎదురు చూస్తూవుంటే ముందు సమాధానం చెబుతావా లేదా ?" కటువుగా అన్నారు. అమ్మ ఎదురుచూస్తూ వుంటుంది అనేసరికి నా వళ్ళు మండింది "ఎంత సేపూ అమ్మా ! అమ్మా ! అంటూ రామకోటి జపించుచున్నట్లు వుండడమే గాని, కట్టుకున్న పెళ్ళాం నా గురించి ఎదురు చూస్తుంది వర్రాగా కాలక్షేపం చేద్దాం. ఎక్కడికైనా తీసుకు వెళ్దాం అనే తలంపు లేకుండా, ఎవర్నో ఏదో అన్నానని చెప్పిన మాట పట్టుకుని నిలదీసి అడగ డానికి వచ్చారు. వాళ్ళమీద వుండే ప్రేమలో కొంత భాగమయినా నాపై లేకపోవడానికి నేనేం పాపం చేశాను. ఎంతసేపూ అమ్మా! అమ్మా! అంటూ అమ్మ వెనకాలే గాని. క్రొత్తగా పెళ్ళయిందని, భార్య అనేది ఒకతె వుందని ఏమైనా నాగురించి ఆలోచించారా? ఆవిడకు మాత్రం తెలి యక్కర్లే. కోడలు ఏమయినా అనుకుంటుంది అనేనా లేకుండా ఎప్పుడూ తన వెనకాల త్రిప్పు కోవడమే ? కోడలికి చోటియ్యలేనంత పుత్ర వాత్సల్యమే వుంటే వివాహం చేయకుండా ఊరుకో వచ్చునుగా. నన్ను ఈవిధంగా హింసించకపోతేనేం ఇంతకూ మీరుచేసుకున్నది నన్నుచూశా. నాడబ్బును చూశా.నాడబ్బుగురించే అయితే చిటికెడువిషంయిస్తే నా పీడ విరగడ అవుతుందిగా. ఆ మాత్రందానికి ఈ విధంగా చిత్రవధ చేయడమెందుకు ? నన్ను చూసికాదు. నా డబ్బును చూసే చేసుకున్నారు" అంటూ పిచ్చిపట్టిన దానిలా ఏడుస్తూ ఆయనవంక చూశాను. దాని కాయన-"నీ డబ్బు ఎవరికి కావాలి. అసంగతి నన్నుకాదు. నీ పెళ్ళి చేయించిన మీ నాన్న స్నేహితుణ్ణి అడుగు. ఇక ఆ విషయాన్ని వదలివెయ్యి. నా విషయంలోకిరా. నేను చిన్నప్పటి నుండీ అలాగే పెరిగాను నీవుకూడా అలాగే అల వాటు చేసుకో" అని తాపీగా అన్నారు. "మిమ్మల్ని అర్థంచేసుకోవడం, మీ పద్ధతులు అలవర్చుకోవడం నా తరంగాదు. నేనిక భరించలేను" అని గట్టిగా ఏడుస్తూ పెట్టిగా ఆయనవంక చూశాను.

విశాల హృదయంలేదు నీకు. "నారో మైండ్" అన్న వారిమాట ఎంత వింతగా వుందో ! జీవిత పర్యంతం మరపురానిది మరవలేనిదీను. ఆ మాట అంతరంతరాలలో నాటుకుపోయింది. భార్యకు తిండీ బట్టే కాకుండా శారీరక మానసిక సుఖాన్నికూడా యివ్వాలని తెలుసుకోలేదంటే శ్రీవారిని యే విధంగా అర్థం చేసుకోవాలో. నా కర్థం కాలేదు.

"అంత భరించలేనిదానవు ఎంతకాలంవుంటావు వచ్చేం సుఖపెడతావు ?" అన్నారు. "అదే నేనూ అడుగుతున్నాను" అన్నాను "నీవేం అడిగినా చెప్ప డానికి నీ ముఖం చూస్తేనే అసహ్యం వేస్తుంది. ఇక నీ సామాను సర్దుకుని వెంటనే వెళ్ళిపో. గెటవుట్. ఐ సే గెటవుట్" అని పెద్దగా అరిచారు. గుడ్లురిమి నావంక కోపంగాచూసి పెద్దపెద్దఅంగలు వేసుకుంటూ వెళ్ళిపోయారు.

నా ముఖం చూడ్డానికే అసహ్యం వేస్తుందట నాలో నాకే నవ్వొచ్చింది. శ్రీవారు వెళ్ళిపొమ్మన్నా రని ఆశ్చర్యపడ్డా తరువాత అందులో అంతగా ఆశ్చర్యపడవలసిన విశేష మేమీ నాకు కనిపించ లేదు.

రూం ముందు రిక్షా దిగుతున్న నన్ను చూసిన వనజ తన కళ్ళను తను నమ్మలేనట్టుగా శిలాప్రతి-మలా నిల్చుండి పోయింది.

★

# సామాన్యుడి ఘోష-సముద్ర ఘోష 7

మరువకోయి నరుడా
ఏ
మరకుము పామరుడా !
పరిగ లేరుకునేవాణ్ణి
పట్టి, చెరబెట్టి మరీ
కుప్పలు నూకే మొగాడు
కూకలు వేస్తున్నాడు
మరువకోయి ...

కక్కుర్తిగ నీ నోటికి
కాస్త విదిల్చే ముందుగ
గోదాము లంతటి పొట్టలు
గొంతువరకు నిండాలె !
మరువకోయి....

తెలియని మానవుడైతే
తెలియజెప్పు టెంతసని ?
తెలియనట్లు నటనమాడు
తెగువే మన పాలిట శని !
మరువకోయి....

జీతభత్య మడుగనులే
మేకలు గాస్తానందిట,
తిరగలేక దస్సి బ్రతుకు
తెరువెరిగిన తోడేలు !
మరువకోయి....

పచ్చకసవు మేస్తుంటే
పసులు కుమ్ముకోవు గదా !
మందకన్న ఘనమా ఈ
మనిషిజాతి ? అదొక భ్రాంతి !!
మరువకోయి ...

మూటల వెనకాల తేనె
మాటలు పేర్చే రథికులు
కోటలు గడతారయ్యా :
కొంప గూల్చుతారయ్యా.
మరువకోయి ...

పరుపల్లే నీ బ్రతుకు
పానుపుకిం దమరిస్తే,
పందిరి మంచాలిమీద
పవ్వళించి ఉన్నారు !
మరువకోయి....

చిటపటమని మౌనంగా
చితులు మండిపోతుంటే,
నులివెచ్చని జలసాలో
చలికాగే వాడున్నాడు !
మరువకోయి....

గడ్డమంటుకొని చురచుర
గంతులేస్తు నీవుంటే
చుట్ట గాల్చుకునేవాడు
సోది వినాలంటాడు !
మరువకోయి ...

చెయితడి తగిలించకుంటె
చిన్నమెత్తు పనిగాదు :
మర తిరగాలంటె తైల
మందించక తప్పదురా !
మరువకోయి....

కడుపుగాలుతున్నా నీ
కలవాటే గదరన్నా :
కడుపునిండ తిన్నవాడు
ఖాళీ భరియించలేడు.
మరువకోయి....

గుళ్ళ గోపురాలు దాటి
కొండ లెదిగి పోతున్నయి :
గుట్టలు పెరిగేటిచోట
గోతులు బహు లోతుంటయి.
మరువకోయి....

కులం మెప్పి, మతం చెప్పి,
గోరీ కడతారు నీకు
మనిషి మంచికన్న వేరు
మత మెక్కడిదోరన్నా ?
మరువకోయి ..

పార్టీ ఏదయినా నిను
బ్రహ్మరథం పట్టేస్తది;
మాటల తిరకాసదిసీ
ఓటు విలువకోసమని
మరువకోయి ...

- కొనకళ్ళ వెంకటరత్నం